## ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన నియమ-నిబంధనలు

## (01-06-2022 నుంచి అమలులోకి వస్తుంది)

### స్కీం వివరములు:

పిఎమ్‌యస్‌బివై అనేది ఒక ప్రమాద భీమా అనగా ప్రమాదం వలన ఏర్పడే మరణము లేక అంగముల అసమర్ధత కొరకు ఏక్సిడెంటల్ డెత్ మరియు డిస్‌ఎబిలిటి కవర్‌ను ఇచ్చునది. ఇది ఒక ఏడాది గడువు వరకు ఇచ్చే కవర్, ప్రతీ ఏడు పునరుద్ధరణ (రెన్యూవల్) చేసుకోవచ్చు. ఈ యోజన పబ్లిక్ సెక్టార్ జనరల్ భీమా సంస్థల ద్వారా (పియస్‌జిఐయస్) మరియు ఇవే షరతులతో అవసరమైన అనుమతితో ఈ ప్రయోజనానికై బ్యాంక్/పోస్టాఫీసుతో ఒప్పందాలు చేసుకున్న దీనికిష్టపడే వేరే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలచే ఈ యోజన ఆఫర్ చేయబడుతూ తమ ఆధీనంలో పరిపాలన నిర్వహించును. దీనిలో పాల్గొనే బ్యాంకులు/పోస్టాఫీసులకు ఇటువంటి ఏదైనా ఇన్సూరెన్స్ కంపెని వాళ్ళ వినియోగదారులకై దీనిని అమలు చేయుటకు స్వేచ్ఛ కలిగి యున్నారు.

### కవరేజ్ యొక్క స్కోప్:-

18 నుంచి 70 ఏళ్ళలోపు ఉండి బ్యాంకు/పోస్టాఫీసుల కార్యకలాపాలులో పాల్గొని, లావాదేవీలు చేసుకుంటున్న అన్ని ఇండివిడ్యువల్ బ్యాంక్/పోస్టాఫీస్ ఖాతాదారులకు ఇందులో చేరే అర్హత ఉన్నది. ఒక వ్యక్తికి ఒకటి లేక వేర్వేరు బ్యాంక్/పోస్టాఫీస్‌లలో ఖాతాలు ఉండి వేర్వేరు బ్యాంక్/పోస్టాఫీసులలో లావాదేవీలుంటే ఆ వ్యక్తి ఒక్క బ్యాంక్/పోస్టాఫీసు ద్వారానే, ఈ స్కీంలో చేరుటకు అర్హుడు. బ్యాంక్/పోస్టాఫీస్ ఖాతాలో చేరుటకై ఆధార్ అనేది సదరు బ్యాంకు/పోస్టాఫీసుకు ఎక్కౌంటుకు కావలసిన ప్రాధమిక కెవైసి గుర్తింపు.

### ఎన్‌రోల్‌మెంట్ మాడలిటి/పీరియడ్

ఈ కవర్ అనేది మొదటి తేదీ జూన్ నుంచి 31 తే.మే వరకు వ్యాపించిన రోజులకు ఒక్క ఏడాది కాలానికే వర్తిస్తుంది. దీని కొరకు అనగా దీనిలో చేరుటకై, ఒక ప్రిస్క్రైబ్డ్ ఫారంలో సూచించబడ్డ బ్యాంక్/పోస్టాఫీస్ ఖాతా నుంచి పే బై ఆటోడెబిట్ (ఆటోడెబిట్ ద్వారా చెల్లించాలి) అని తెలియచేయబడ్డ ఫారం కావాలి దానిని ప్రతి ఏడు 31 తే.మే నాటికి ఇవ్వాలి. పూర్తి వార్షిక ప్రీమియం చెల్లింపుపై తరువాతి కాలంలో జాయిన్ అయ్యే అవకాశం ఉన్నది. ఏదేమైనా అర్జీదారుడు నమోదు/ఆటో డెబిట్‌కై ఖచ్చితము కాని/చాలారోజులకు వర్తించే (లాంగ్ ఆప్షన్) లా ఒక అర్జీ పెట్టవచ్చును. కానీ పాత అనుభవాల ఆధారంగా ఇవే నిబంధనలకు లోబడిన స్కీం కొనసాగించడానికి వర్తించేలా ఉండాలి. పైన తెలిపిన నిబంధనల నమూనాల ద్వారా స్కీం నుంచి ఏ పాయింట్‌లోనైనా వైదొలగిన వాళ్ళు మరల స్కీంలో చేరవచ్చును.

ప్రతీ ఏడు ఈ అర్హత ఉన్న కేటగిరిలో కొత్తగా చేరేవాళ్ళు లేక ఇంతకుముందు చేరని ప్రస్తుతము అర్హత పొందిన వ్యక్తులు స్కీం కొనసాగినన్ని రోజులు భవిష్యత్తులో కూడా అనగా రాబోయే ఏడాదులలో కూడా కొనసాగవచ్చు.

**ప్రయోజనాలు:ఈ క్రింది జాబితా ప్రకారం ఉంటాయి**

| లాభాల/ప్రయోజనాల జాబితా | భీమానగదు |
|---|---|
| ఎ.మరణం | రూ.2 లక్షలు |
| బి.పూర్తిగా & తిరిగి కోలుకోని విధంగా రెండు కళ్ళు,లేక 2 చేతులు,2 కాళ్ళ నిరుపయోగ పరిస్థితి | రూ.2 లక్షలు |
| సి.పూర్తిగా & తిరిగి కోలుకోలేని విధంగా ఒక కన్ను,ఒక చేయి లేక ఒక కాలి నిరుపయోగ పరిస్థితి | రూ. లక్ష |

**ప్రీమియమ్:**

ప్రతి ఒక్క సభ్యునికి రూ.20/- ఈ ప్రీమియం నగదు,ఈ స్కీం కింద ప్రతి వార్షిక కవరేజ్ కాలంలో జూన్ 1వ తేదీ నాడు లేక అంతకు మునుపే ఒక వాయిదాకు,ఆటో-డెబిట్ సౌకర్యం ద్వారా ఖాతా దారుని బ్యాంక్/పోస్టాఫీస్ ఎకౌంట్ నుంచి మినహాయింపబడుతుంది.ఒకవేళ జూన్ 1వ తేదీ తరువాత ఆటోడెబిట్ జరిగితే బ్యాంక్/పోస్టాఫీస్‌చే ఆటోడెబిట్ జరిగిన నాటినుంచి కవర్ కొనసాగుతుంది.

వార్షిక క్లెయింస్ అనుభవాలపై ఆధారపడి ప్రీమియం పున:పరిశీలన జరుగుతుంది.

**అర్హత షరతులు:**

దీనిలో పాలు పంచుకునే ఇండివిడ్యువల్ బ్యాంక్/పోస్టాఫీస్ 18 నుంచి 70 సం.ల వయస్సు వాళ్ళై ఉండాలి.(దగ్గరలో ఉన్న పుట్టిన తేది) పైన తెలిపిన నమూనా ప్రకారం చేరుటకు/ఆటో డెబిట్‌కు వీలు కలిగించుటకై వీళ్ళు తమ ఆమోదం తెలపాలి.అటువంటి వ్యక్తులు స్కీంలోనికి నమోదుగావించబడతారు.

**మాస్టర్ పాలశీదారులు**

ఇందులో పాలుపంచుకునే బ్యాంక్/పోస్టాఫీస్ వాళ్ళు ఇందులో చేరే సబ్‌స్క్రైబర్ల తరపున,మాస్టర్ పాలసీ హోల్డర్‌గా ఉంటారు.సంబంధిత జనరల్ భీమా కంపెని వాళ్ళు దీనిలో పాలు పంచుకునే బ్యాంకులను సంప్రదించి ఒక సామాన్య & సబ్‌స్క్రైబర్ ఫ్రెండ్లీ పరిపాలన & క్లెయిం సెటిల్‌మెంట్ విధాన చర్యలను ఫైనలైజ్ చేశారు.

**కవర్ తొలగింపు/రద్దు**

ఈ కింద తెలిపిన సందర్భాలలో సభ్యునికై ఉన్న ఏక్సిడెంట్ కవర్ రద్దు చేయబడుతుంది.అలాగైతే ఎటువంటి ప్రయోజన చెల్లింపులు ఉండవు.

1. 70 సం॥ల వయసు వచ్చినాక (దగ్గరలో ఉన్న పుట్టిన తేది,పరిగణించబడుతుంది)

2. బ్యాంక్/పోస్టాఫీసులలో ఖాతా రద్దైనప్పుడు/మూసివేసినప్పుడు భీమాను అమలులో ఉంచుటకు సరిపడ ఖాతాలో బాలన్స్ లేకుంటే

3. సభ్యుడు ఒకటికన్నా ఎక్కువ ఖాతాల ద్వారా కవర్ అయితే ఇది తెలియక ఇన్సూరెన్స్ కంపెనీలచే ప్రీమియం తీసుకోబడినప్పుడు ఇన్సూరెన్స్ కవర్ అనేది ఒకే ఒక్క బ్యాంక్/పోస్టాఫీసు ఖాతాకు పరిమితమై ఉంటుంది.డూప్లికేట్ భీమా(లు) కు చెల్లించిన ప్రీమియం రద్దు చేయబడి చెల్లవు.

4. చెల్లింపు జరపవలసిన తేదీకి,ఖాతాలో అవసరమైన బ్యాలన్స్,లేకపోవటం చేత పరిపాలనా పద్ధతిలోని పొరబాటు వలన కానీ చెల్లింపు జరపవలసిన తేదీకి చెల్లింపు జరగపోవటం లేక ఇతర సాంకేతిక కారణాల వలన ఇలా జరిగితే కవర్ ఆపేయబడుతుంది.కానీ,తరువాత కాలంలో అమలులోనికి తెచ్చే నిబంధనలకు అనుగుణంగా వార్షిక ప్రీమియం అందిన తరువాత ఈ లోపాలు సవరించబడతాయి. ఈ కాలంలో రిస్క్ కవర్ తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది. & రిస్క్ పునరుద్ధరణ అనే విషయం కేవలం బీమా కంపెనీల జాగ్రత్త& అభీష్టం మేరకే ఉంటుంది.

5. ఆటోడెబిట్ ఆప్షన్ ఇవ్వబడినప్పుడు పాలు పంచుకునే బ్యాంక్‌లు,అదే నెలలో ప్రీమియం నగదు మినహాయిస్తాయి.ముఖ్యంగా ప్రతీ ఏడు మే నెలలోనే మరియు సదరు నగదును అదే నెలలో చెల్లిస్తుంది.

**పరిపాలన:**

పై విషయాలకు సంబంధించిన వరకు,సదరు యోజన నిర్వహించే విధానం,భీమా కంపెనీలచే నిర్ణయింపబడిన ప్రామాణిక చర్యను అనుసరించి ఉంటుంది.డేటా ఫ్లో ప్రాసెస్ (వివరాల కదలిక చర్య) మరియు డేటా ప్రొఫార్మాలు విడిగా ఇవ్వబడతాయి.

ఆటో డెబిట్ ద్వారా

నిర్దేశిత కాలంలోనే ఖాతాదారుల నుంచి ఖచ్చితమైన వార్షిక ప్రీమియం వసూలు చేయడం పాలు పంచుకునే బ్యాంక్/పోస్టాఫీసుల పూర్తి బాధ్యత.

పాలు పంచుకునే బ్యాంక్/పోస్టాఫీసులచే నిర్దేశించిన ప్రొఫార్మాలోనే నమోదు ఫారం/ఆటో డెబిట్ అనుమతి పొందబడి వాటిని వాళ్ళు తమ వద్ద ఉంచుకోవాలి.క్లెయిం జరిగినప్పుడు సదరు భీమా కంపెనీలు వాటిని ఇవ్వవలసినదిగా అడగవచ్చును.ఏ సమయందైనా ఈ పత్రాలు అడిగే హక్కు సదరు భీమా కంపెనీకి ఉంటుంది.

ఎక్నాలెడ్జ్మెంట్ స్లిప్-కమ్ భీమా సర్టిఫికెట్లోనే ఎకనాలెడ్జ్ స్లిప్లు ఉంచుకోవచ్చును.

ఏదైనా కొత్త భవిష్యత్ పునరుద్ధరణ (రెన్యువల్) ఒకవేళ అటువంటి పరిస్థితి వస్తే దానికి ముందే సదరు స్కీం కొనసాగక పోవచ్చును.

**ప్రీమియం ప్రత్యేకత:**

1) భీమా కంపెనీలకు చెల్లించవలసిన భీమా ప్రీమియం ఒక సభ్యునికి సం॥నికి రూ. 20/-

2) ఇన్సూరర్ (భీమా చేయించుకునే వారిచే,వ్యాపార కరస్పాండెంట్లకు ఏజెంట్లకు చెల్లించబడే కమీషన్ రూ. 1/-
(ఇది కొత్త ఎన్రోల్మెంటు (నమోదు) కు మాత్రమే వర్తిస్తుంది).

3) ఇన్సూరర్చే పాలు పంచుకునే బ్యాంక్నకు నిర్వహణ ఖర్చుల క్రింద చెల్లించబడునది.ఒక సభ్యునకు ఏడాదికి రూ. 1/-

నోట్:వ్యాపార కరస్పాండెంట్లకు ఏజెంట్ల మొదలగు వాళ్ళకు చెల్లించబడే కమీషన్ నగదు,ప్రత్యేకంగా ఐటం 2లో సూచించిన విధంగా ఈ కింది పరిస్తితులలో మిగుల్చుకొనవచ్చును.ఖాతాదారుడు,ఎలక్ట్రానిక్ మీన్స్ ద్వారా తనంతట తానే నమోదు చేయించుకుంటే ఇది ఐటమ్ 1లో ప్రత్యేకం సూచించినట్లుగా వినియోగదారుని బెనిఫిట్ రూపంలో అందించబడును.